01ATP01F_01ATP01F.qxd 01-09-2025 PM 11:13 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 02 సెప్టెంబర్ 2025 | పేజీలు : 04


## ముఖ్యమంత్రి సభాస్థలాన్ని పరిశీలించిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు




**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ కోసం జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ 80ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేయబోవు బహిరంగ సభ కోసం స్థలాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్సవితమ్మ జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో కలసి పరిశీలిచిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పరిశీలించారు. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే విధంగా చేస్తున్న ఆరోపణలకు సూపర్ సెక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సభా ప్రాంగణం, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వెంకట కృష్ణ యాదవ్,, శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆయన మంత్రి వర్గంలో పని చేయడం నా అదృష్టం

**- ముఖ్యమంత్రి చంద్రబాబుని చూసి ఎన్నో నేర్చుకున్నాం - ఆయన నాకు రాజకీయ గురువులాంటి వారు.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- సీఎంగా చంద్రబాబు 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు - చంద్రబాబు స్ఫూర్తితోనే రాప్తాడు అభివృద్ధి చేస్తున్నామన్న సునీత**




కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి నాయకులు

**అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ఐదేళ్ల పాటు మంత్రిగా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలైన సందర్భంగా ఆమె అనంతపురంలో సంబరాలు చేసుకున్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తైందని.. తెలుగు నేలపై 4 సార్లు సీఎంగా పనిచేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు.

ఇది రానున్న రోజుల్లో ఎవరూ సాధించలేని ఘనత అన్నారు. తన జీవితంలో ఎన్నో సంక్షేభాలు, అవరోధాలు ఎదుర్కొని నిలబడ్డారని.. పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలు చూసినా ఆయన చాణిక్యతతో మళ్లీ విజయాల్ని అందించారన్నారు. హైదరాబాద్ లాంటి మహానగరానికి అంత కీర్తి ఉందంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు. ఆరోజు హైటెక్ సిటి నిర్మించకపోయి ఉంటే.. హైదరాబాద్ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. మొదటి నుంచి యువత కొత్త మార్గంలో వెళ్లేలా చూస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నపిల్లాడి దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి చంద్రబాబే స్ఫూర్తిగా ఉంటారన్నారు. టెక్నాలజీతో ఏమైనా సాధించవచ్చని మొదటి నుంచి నమ్మారని.. ఇప్పుడు వ్యవసాయంలోకి కూడా టెక్నాలజీని తీసుకొచ్చి కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు. ఆ రోజు డ్రిప్పు, స్ప్రింక్లర్లను రాష్ట్రానికి పరిచయం చేశారని.. ఇప్పుడు డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇలా అనేక నిర్ణయాలు, అంశాలు ఆయన నుంచి స్ఫూర్తి పొందానన్నారు. తనను రాజకీయంగా ప్రోత్సహించిన ఆయన.. ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలిచారన్నారు. రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు గురువు లాంటి వారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## సోలార్ విద్యుత్‌తో విద్యుత్ సమస్యలకు సెలవు

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, సమావేశానికి హాజరైన గ్రామస్తులు

**శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం క ఇంద జిల్లాలోని మొట్టమొదటి ఆదర్శ గ్రామంగా ఎంపికైన గుమ్మేపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరా యం, అధిక వ్యయం లేకుండా ప్రధానమంత్రి సోలార్ ఘర్ యోజన పథకం అమలును కేంద్రంలోని కూటమి ప్రభుత్వం చేయడం చాలా ఉపయోగ కరమ ని పేర్కొన్నారు. దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఈ కార్యక్ర మాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా గుమ్మేపల్లి పంచాయి తీలోని అన్ని ఇళ్లకు విద్యుత్ దీపాలకు, ప్రభుత్వ కార్యాలయాలు, అలాగే రాబోయే రోజుల్లో రైతులు వ్యవసాయం కోసం ఉపయోగించే విద్యుత్ మోటార్లకు, విద్యుత్ వినియోగ స్థానంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్స రాలు కావడంతో ఇదేరోజు గుమ్మేపల్లి గ్రామంలో సోలార్ ప్రాజెక్టు ప్రారంభిం చడం చాలా సంతోషకరమని ఆమె అన్నారు.

గుమ్మేపల్లి పంచాయితీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణకి, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, గుమ్మేపల్లి గ్రామ సర్పంచు దేగల లలితమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు, సాకే అనీల్‌కుమార్, మాసుల్ చంద్రమోహన్, మట్లగొంది అనిల్‌కుమార్, తరిమెల విజయ్‌కుమార్, ఉల్లికల్లు రంగారెడ్డి, ఆకులేడు నాగభూషణం, కల్లుమడి ఓబిరెడ్డి, శశిధర్‌నాయుడు, లోలూరు చౌదరి, మట్లగొంది సర్పంచు రమేష్, చిన్న జలాలపురం కుళ్లాయప్ప, టిడిపి యూత్ నా యకులు సుధా కర్, సుదర్శన్‌నాయక్, బ్యాళ్ల సుదర్శన్, అలంకరాయునిపేట రంగారెడ్డి, నగరూరు పెద్దన్న, కోయగూర పెద్దన్న, దేగల శ్రీనివాసులు, దేగల కిరణ్, ఎంపిడిఓ భాస్కర్, ఇన్‌చార్జ్ ఏఈ విజయ్‌కుమార్, డాక్టర్ శంకర్‌నాయక్, ట్రాన్స్‌కో ఏడి రఘు, ఎంఈఓ నరసింహరాజు, పశువైద్యాధికారి కిరణ్‌కు మార్‌రెడ్డి, వెలుగు ఏపిఎం ఈశ్వరయ్య, పంచాయితీ కార్యదర్శిలు లీలావతి, నాగరాజు, సచివాలయ ఉద్యోగులు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం.

**దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ. - ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**




పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**కొత్తచెరువు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త.** ప్రజాసంక్షేమమేధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శాసన సభ్యులు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు కొత్తచెరువు మండల పరిధిలోని కోడపగానిపల్లిగ్రామంలో ఎన్టీఆర్‌భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ సందర్భంగా ఎస్సీ కాలనీలో దివ్యాంగులకు ట్రైసైకిల్స్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం కొడప గానిపల్లి ఎస్సీ కాల నీలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మె ల్యేకి గ్రామస్తుల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల మధ్య కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డికు ఘనస్వాగతం పలకరు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ ,పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దేశంలోని అత్యధిక పెన్షన్ అం దజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆం ధ్రప్రదేశ్ అని తెలిపారు. పేదల కుటుంబాలకు ముఖ్య మంత్రి చంద్రబాబు ఇంటి పెద్దకొడుకుగా అండగా ఉంటారని పేర్కొ న్నారు. అనంతరం 10 ఏళ్ల దివ్యాంగుడు బాబాయ్య కుమారుడుమో హన్ కృష్ణ అనే బాలుడికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ట్రై సైకిల్‌ను అందజేశారు. ఆకుటుంబ సభ్యులతో పాటు బాలుడు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞత లు తెలిపారు. అనంతరం ఇండ్ల వెంకటం పల్లి మీర్జా పురం బంగారు చెన్నేపల్లి, తలమర్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు తలమర్ల గ్రామానికి చెందిన నల్లమ్మఅనే దివ్యాంగురాలకు ,9సంవత్స రాల దివ్యాంగులు వెంకటేష్‌కి ట్రై సైకిల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి దివ్యాంగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో నటరాజ్ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసు లుకన్వీ నర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు స్టోర్‌డీలర్ శివయ్య ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్ ఈడిగ రాజశేఖర్ గౌడ్ దాసరి శ్రీరాములు, మాధవి మీర్జాపురం గోపాల్‌రెడ్డి తలమర్లసూరి డిష్ చంద్రయుడు మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవుతున్నాయి

**- కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 10న అనంతపూర్‌లో మహాసభ - 3.5 లక్షల మందితో సభ నిర్వహణకు సన్నాహాలు**

**- రాష్ట్రంలో అన్ని పార్టీల ప్రధాన నాయకులు సభకు వస్తారు - రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**




విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్. చిత్రంలో మంత్రి టీజీ భరత్ ,కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకుంటున్న మంత్రులు

**అనంతపురం, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త బ్యూరో)**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌హిట్ అవుతున్నాయని, హామీఇవ్వకున్నా మత్స్యకార భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు హామీఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అవుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల పదో తేదీన అనంతపురంలో పెద్ద బహిరంగసభలో నిర్వహిస్తున్నట్లు, ఈ సభకు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం అనంతపురంలోని రహదారుల భవనాలుశాఖ అతిథిగృహంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులతో పదో తేదీ నిర్వహించబోయే సభ, ఇతర ఏర్పాట్ల గురించి సమీక్ష జరిగింది. సమీక్ష తర్వాత అనంతపురం జిల్లాఇన్చార్జి టీజీ భరత్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పయ్యావులకేశవ్ విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రం కోలుకుంటుంది ప్రజలు తెలివైన నిర్ణయం తీసుకొని కూటమిని గెలిపించడమే ఇందుకు కారణం అన్నారు. రాష్ట్రంలో పింఛన్‌లు గత ప్రభుత్వంలో 42 లక్షల మందికి ఇస్తుంటే మేము 62 లక్షలకి ఇస్తున్నాం అని వెల్లడించారు. అన్నదాత సూకీభవ పథకంకింద కేంద్ర ప్రభుత్వంతో కలిసి రైతులకు 20 వేలు చొప్పున ఇస్తున్నాం. రాష్ట్రం లో లా అండ్ ఆర్డర్ బాగా పనిచేస్తుంది. ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది.. సీఎం తొలిసమావేశంలోనే కక్ష సాధింపు ఉండదు అనిచెప్పారు. ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అని, మద్యం కేసులో నిందితులు శిక్ష నుంచి తప్పించుకోలేరూ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జరిగే మహాసభ అనంతపురం లో రాంనగర్ 80 ఫీట్ రోడ్ ఎక్స్టెన్షన్లో జీఎంఆర్ ఇంద్రప్రస్తా వద్ద జరుగుతుందన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున మహిళలు వచ్చేలా ప్లాన్ చేస్తున్నాం. మహా సభను విజయవంతం కోసం కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు అందరూ శ్రమిస్తారని మంత్రి పయ్యాల కేశవ్ వెల్లడించారు. ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు సభ అని నిర్ణయించాం.. అధిష్టానం తో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం అని ఆయన వెల్లడించారు. సీఎం అయ్యి చంద్రబాబు 30 ఏళ్లు అవుతున్న తరుణం లో సంబరాలు చేసుకున్నాం ఆయన వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, సురేంద్ర బాబు, గుమ్మనూరు జయరాం, కందికుంట వెంకటప్రసాద్, దగ్గుబాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ టిడిపి జిల్లా నేతలు వెంకట శివుడు యాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పరిటాల శ్రీరామ్, శ్రీధర్ చౌదరి, వెంకటరాముడు, రాయల్ మురళీ, జనసేన జిల్లా అధ్యక్షులు అయిన అహుడా చైర్మన్ టీసీ వరుణ్, చిలకం మధుసూదన్‌రెడ్డి, బిజెపి జిల్లా నేతలు సంధింటి శ్రీనివాసులు, చార్లెస్ చిరంజీవి రెడ్డి తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే చంద్రబాబు లక్ష్యం

**- కళ్లు, చెవులు ఉన్నా.. వైసిపి నాయకులు చూడరు..వినరు - స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**




స్త్రీ నిధి కింద మహిళకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట, స్త్రీ శక్తి విజయోత్సవ సభకు హాజరైన మహిళలు

**కదిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** వైసిపి నాయకులకు కళ్లు, చెవులు ఉన్నా..కనపడలేదు, వినపడ లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సూపర్ సిక్స్, సూపర్ హిట్ పేరుతో స్త్రీ శక్తి విజయోత్సవ సభ సోమవారం పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సభకు పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడు తూ . ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి దైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా వారి కళ్ల ల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. విద్యార్థినీల విద్యాభివృద్ధికి 2004లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు వస్తున్నాయని, సూపర్ సిక్స్ అని చెప్పి సూపర్ హిట్ చేసి చూపించారన్నారు. ఎన్టీ ఆర్ భరోసా పథకం కింద ఒకేసారి రూ.1000 పెంచి 4వేల పెన్షన్ ఇంట్లో ఎంత మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటే అందరికీ తల్లికి వందనం కింద రూ.13 వేలు ఆర్థిక సాయం, అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతా ల్లో రూ.7వేలు, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలెండర్లు, మెగా డిఎస్సీ ద్వారా 16347 టీచర్ పోస్టులను భర్తీ చేశామ న్నారు. ఆర్టిసి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకు న్నార న్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని మహిళలకు ఎప్పుడు లేని విధంగా విరివిగా రుణాలు ఇసు _న్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఇన్ని మంచి పనులు చేస్తుంటే సైకో జగన్, వారి పార్టీ నాయకులు నోటికి వచ్చినట్లు తప్పు డు విమర్శలు చేస్తున్నారన్నారు. గత వైసిపి హయాంలో ఏరోజైనా దైర్యంగా ఇలా ప్రజల్లోకి వచ్చారా అని ప్రశ్నించారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రూ.20లక్షల వరకు రుణాలు, అందులో 10 లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తున్నా మన్నారు. అనంతరం స్త్రీ నిధి పథకం కింద 332 సంఘాలకు 3,320 మంది సభ్యులకు 28.23 కోట్ల మెగా చెక్, స్త్రీ నిధి కింద 1127 మంది సభ్యులకు 9.52 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్. పార్థసారధి, మున్సి పల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కు మార్, వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖర్ ఆచారి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కార్యక ర్తలు నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్ష పీఠం..గుండుమలను వరించేనా...



మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే స్వామి (ఫైల్ ఫోటో)

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త.** సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష స్థానం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి దక్కేనా అని నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడుగా ఉన్న గుండుమల తిప్పేస్వామి ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తూ ఉంటారు. ఉమ్మడి జిల్లా పరిషత్ అధ్యక్షుడుగా పనిచేసినప్పుడు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లతో మంచి సత్సంబంధాలు కొనసాగించి ఆయా ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారు. ఇప్పుడు జిల్లా అధ్యక్ష పీఠం గుండుమల తిప్పే స్వామికి ఇస్తే సామాన్య కార్యకర్త నుండి నాయకుల వరకు అందర్నీ ఏకతాటి పైకి తీసుకొచ్చి కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తాడని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు వైసీపీ ప్రభుత్వంలో లో ఎన్ని అడ్డంకులు సృష్టించిన కార్యకర్తలు ఇబ్బందులు పెట్టిన కార్యకర్తలకు నేనున్నా అంటూ కార్యకర్తలకు ధైర్యం చెపుతూ వెన్నంటే నిలిచారు కార్యకర్తలను కాపాడుకున్నారు నియోజకవర్గంలో బలమైన తెలుగుదేశం పార్టీ క్యాడర్ను నిర్మించారు హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నేతలతో ప్రత్యేక సత్సంబంధాలు కొనసాగిస్తూ తన కట్టుప్రతేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు సత్య సాయి జిల్లా అధ్యక్ష పీఠానికి 17 మంది పోటీలో ఉన్నారు. ఎక్కువమంది నేతలు గుండుమల వైపే మొగ్గు చూపుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది అందులో బీసీ నాయకుడు కావడం జిల్లాపై పట్టు ఉండడంతో అధిష్టానం కూడా గుండుమల వైపే మొగ్గు చూపుతున్నట్లు కార్యకర్తలు పేర్కొంటున్నారు రాష్ట్ర పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమాన్ని కూడా రాష్ట్రంలోనే మొదటి స్థానం లో నిలిపేందుకు తీవ్రంగా కృషి చేశారు. పార్టీ కార్యక్రమాలలో రాష్ట్రంలోనే నియోజకవర్గంనికి గుర్తింపు తీసుకువచ్చారు. జిల్లా అధ్యక్ష పీఠంపై అధిష్టానం ఎవరి వైపు ముగ్గు చూపుతోందో వేచి చూడాల్సిందే.

## పౌష్టికాహార వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కంబదూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త



గర్భిణీలను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు మండలం కురాకులపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు ఏర్పాటుచేసిన శ్రీమంత కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలను ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆశీర్వదించారు. పౌష్టికాహారంతోనే గర్భిణీలకు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ పద్మజ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో అపశృతి

### ట్రాక్టర్ దూసుకెళ్లి ఒకరి మృతి 9 మందికి గాయాలు

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనం లో అపశృతి చోటు చేసుకుంది. వినాయకున్ని నిమజ్జనానికి ట్రాక్టర్లో తరలిస్తుండగా ఒకసారిగా ట్రాక్టర్ అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లడంతో మారుతి 37 అక్కడికక్కడే మృతి చెందగా మరో 9 మందికి గాయాలయ్యాయి గాయపడిన వారిని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న వెంటనే పరిగి పోలీసులు గ్రామానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో గాయపడిన వారిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి భరోసా కల్పించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

## ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారుల తనిఖీలు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త



స్టాక్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

తహశీల్దారు బ్రహ్మ సముద్రం వారు అందించిన సమాచారం మేరకు సోమవారం మండల వ్యవసాయ అధికారి క్వాలిటి కంట్రోల్ శ్రావణ్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి నంద కిరణ్ తో కలిసి శ్రీ లక్ష్మి నరసింహ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ వేపులపర్తి గ్రామమలో ఎరువుల దుకాణం తనిఖీ చేయడం జరిగింది . తనిఖీ లో భాగంగా స్టాక్ బోర్డు సరిగా లేనందున, ధర వివరాలు స్టాక్ బోర్డు నందు చూపించక పోవడం, స్టాక్ రిజిస్టర్ కు డిబిటికు మధ్య వ్యత్యాసం ఉండటం ,మరియు అనుమతి పత్రాలు లేని వివిధ వివిధ రకాల కంపెనీ లకు చెందిన ఎరువులను, వివిధ రకాల కంపెనీ లకు చెందిన 40.3 మెట్రిక్ టన్నుల ఎరువులు మొత్తం రు.11 .48 లక్షల విలువ కలిగిన ఎరువులను జప్తు చేయడం జరిగింది. పేర్కొన్న తప్పిదాలకు గాను క్రయ విక్రయాలు నిలుపుదల చేయడం జరిగింది. ఈ రిపోర్ట్ ను సహాయ వ్యవసాయ సంచాలకులు కళ్యాణ దుర్గం గారికి తదుపరి చర్యల నిమిత్తం రిపోర్ట్ ను సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ రైతులు అందరూ జీఎస్టీ బిల్లును పొందాలని, దుకాణ దారులు ఎం ఆర్ పి కన్నా అధిక ధరలకు అమ్మకూడదు అని సూచనలు ఇవ్వడం జరిగింది. ఎం ఆర్ పి కన్న ఎక్కడయినా అధిక ధరలకు అమ్మిన యెడల గ్రామ వ్యవసాయ సిబ్బంది లేదా మండల వ్యవసాయ సిబ్బంది కు సంచారం ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## వేపులపర్తి వారపు సంత వేలం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

వేపులపర్తి గ్రామపంచాయతీ నందు వారాంతపు సంత మార్కెట్ వేలమును సోమవారం నిర్వహించడం అయినది అత్యధిక వేలం పాటదారుడిగా రామకృష్ణ అనే అతను 43 వేల రూపాయలకు వేలమును దక్కించుకోవడం జరిగింది. ఈ వేలం పాటలో పాల్గొన్నటువంటి వారు డి ఎల్ పి ఓ నాగేశ్వరరావు, ఈవోపిఆర్డి రంగనాయకులు, సర్పంచ్ పి రంగప్ప మరియు పంచాయతీ కార్యదర్శి ఇతర గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అవ్వ తాతలకు ఆసరా ఎన్టీఆర్ భరోసా పెన్షన్.

కనేకల్లు సెప్టెంబర్ 01 ప్రభాతవార్త



పెన్షన్లు పంపిణీ చేస్తున్న తిదేపా నాయకులు

కణేకల్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల ఇవ్వవలసిన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి తెలుగుదేశం నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఆనంద రాజులు మాట్లాడుతూ,దేశంలోనే పింఛన్ల సంక్షేమ పథకానికి ఆద్యులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని, దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పింఛన్లను రూ.200 నుంచి రూ.2000 కు, రూ.3000 నుండి రూ.4000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందని, గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందారని, అలాంటి పింఛన్ల తొలగింపునకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే కొన్ని కారణాలతో వెరిఫికేషన్లో అర్హులకు కూడా నోటీసులు రావడం బాధాకరమని, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, అర్హులైన అందరికీ దివ్యాంగ పింఛన్ ఇవ్వాలని ఆదేశించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అర్హులైన వారందరికీ పింఛన్ల డబ్బులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లాలెప్ప,ఆనంద్ రాజులు, చాంద్ బాషా,అనిల్ ఇంకా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### పాల్గొన్న తెదేపా మండల కన్వీనర్, సింగిల్ విండో డైరెక్టర్

గుడిబండ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కెకె పాళ్యం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరనప్ప, సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఎంత ఆర్థిక కష్టాల్లో ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను అందిస్తూ అండగా నిలిచారని కొనియాడారు.

## నేడు రక్తదాన శిబిరం

హిందూపురం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని పరిగి బస్టాండ్ నందు రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం, 20 కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం ప్యాకెట్లను మొదలగు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు జనసేన పార్టీ హిందూపురం మండల అధ్యక్షులు చక్రవర్తి మీడియాకు తెలిపారు. జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

## టిడిపి కమిటీల్లో కష్టపడిన వారికే స్థానం



ప్రసంగిస్తున్న పట్టణ అధ్యక్షులు వెంకటేష్

హిందూపురం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలకే నూతనంగా ఏర్పాటు చేయనున్న కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పట్టణ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ నేతలు జరిగిన ఈ సమావేశంలో సత్య సాయి జిల్లా పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు, మున్సిపల్ చైర్మన్ రమేష్ తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు అనుబంధ కమిటీల ఎంతగానో తోడ్పడుతాయని పార్టీ సిద్ధాంతాల ప్రకారం పట్టణ ముఖ్యమైన కమిటీతో పాటు తెలుగు యువత, తెలుగు మహిళ, టిఎన్టియుసి, మైనార్టీ సెల్, బిసి, ఎస్సీ, ఎస్టీ సెల్ వంటి అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అని ప్రజాస్వామ్యబద్ధంగా అందరి సమక్షంలో పేర్లు తీసుకొని అందులో సరైన వ్యక్తులను అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా వివిధ హోదాలతో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ జె పి కె రాము, నాయకులు మంగేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, సునీతమ్మ, నాగమణి, రహమత్, ఆయుబ్, నెట్టప్ప, భాస్కర్, అమర్నాథ్ డైమండ్ బాబా, ప్రియా గంగాధర్, దుర్గా నవీన మొదలగువారు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నాయకులు మృతి

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న దీపిక

మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు సింగిరెడ్డిపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ దీపిక గ్రామానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారికుటుంబాని ఓదార్చి పార్టీఎల్లవేళాల అన్నివిధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ చంద్ర శేఖర్ రెడ్డి, నాయకులు బండి రాము, శివారెడ్డి, మనోజ్ గౌడ్ నరసింహ రెడ్డి, నాగిరెడ్డి, ముశ్వీర్ ,ముజ్జు, అన్నూ భాయ్, రఫీక్, కురుబ హరి తదితరులు నివాళులు అర్పించారు.

## చెరువులోపడి యువకుడి మృతి...!

ధర్మవరం, సెప్టెంబర్ 01(ప్రభాతవార్త)



మృతుడు బత్తల మహేశ్ (ఫైల్ ఫోటో)

ధర్మవరం చెరువులోకి పడి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వన్టేన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలమేరకు పట్టణంలోని మార్కెట్వీధికి చెందిన బతా మహేశ్ (36) ఆదివారం నిమజ్జనానికి వెళ్లాడు, అయితే నిమజ్జనంలో ముఖంపై, శరీరంపై పడిన రంగులను శుభ్రంచేసుకోవడానికి ధర్మవరం మొదటి మరువ వద్దకు వెళ్లాడు. అయితే అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతను చెరువు వద్ద రం గులు పోవడానికి కడుక్కొంటుండగా ప్రమాదవ శాత్తు కాలు జారీ చెరువులోపడ్డాడు. అయితే చెరువులో నీటిబురధలో ఇరుక్కుపోయి మృతిచెందాడు. సోమవారంఉదయం చెరువులోకి చేపలపట్టడానికి వెళ్లిన వాళ్లకు మొదట శవం కనిపించి కొద్ది చేపటికి కనిపించకపోవడంతో వారు 100 డయల్‌చేశాడు. దీంతో సమాచారం అందుకున్న వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తన సిబ్బందితోచెరువు వదకు వెళ్లి పరిశీలించి అగ్నిమాపకసిబ్బందిని పిలిపించారు. అగ్నిమాపక సిబ్బంది.స్థానికులు చెరువులోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. మద్యాహ్నం 2గంటల సమయంలో మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని భార్య విమల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ తెలిపారు. మృతుడు కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మృతునికి భార్యతోపాటు కుమారుడు నిహాన్ ఉన్నాడు.

## కోలాహలంగా వినాయక నిమజ్జనం

బుక్కపట్నం, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త



వినాయకుని నిమజ్జనానికి తీసుకెళుతున్న దృశ్యం

మండల కేంద్రమైన బుక్కపట్నంలో వినాయక నిమజ్జన మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. గత ఐదు రోజులుగా వినాయకుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలతో చవితి ఉత్సవాలు నిర్వహించిన ప్రజలు ఐదవ రోజైన సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాదులకు అన్న ప్రసాదాలను పంచిపెట్టారు. యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## సాగునీటి కాలువలు మరమ్మతులు చేపట్టండి.

కొత్తచెరువు సెప్టెంబర్ 01 ప్రభాత వార్త.

శ్రీసత్యసాయిజిల్లా బుక్కపట్నం చెరువుఆయకట్టు భూములకు సంబంధించిన సాగునీటి కాలువలు మరమ్మత్తులు చేపట్టి చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందేలా చూడాలని కొత్తచెరువు మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు యం వి పాపన్న సోమవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదికలో ఆర్డీవో సువర్ణకి ఫిర్యాదు చేశారు వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా రావడంతో హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు బుక్కపట్నం చెరువుకు రానున్నాయి అయితే ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులు ఇప్పటికే వరి పైరు వేసుకోవడం జరిగింది చాలామంది రైతులు కి చివరి ఆయకట్టు భూములకు నీరు అందుతుందో లేదో అనే భయంతో సందేహిస్తున్నారు కాబట్టి సంబంధిత అధికారులు స్పందించే కొత్తచెరువులో ఉన్న వివిధ సాగు నీటి కాలువలు వాటిలో ముఖ్యంగా బుక్కపట్నం రహదారిలో మరువ సమీపంలో ఉన్న గార సాగునీటి కాలువ, పెద్ద కాలువ, చిన్న కాలువ, కట్టు కాలవ, మైలేపల్లి చెరువుకు నీరు వెళ్లే కాలువ , తిమ్మరసుకుంట కాలవ తదితర కాలువల్లో జనుము, గడ్డి, కొన్నిచోట్ల ముళ్లపొదలతో మరికొన్ని చోట్ల కాలువలు ముంపుకు గురయినాయి సంబంధిత కాలువలలో పూడిక తీయించి, కాలువలు మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## చట్ట పరిధిలో న్యాయం చేస్తాం జిల్లా ఎస్ పి వి.రత్న

పుట్టపర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త



ప్రజలను ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారించి సత్వరమే బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారించి న్యాయపరమైనటువంటి వాటికి సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూతగాదాలు, సైబర్‌మోసాలు,ఉద్యోగాలు, వ్యాపారల పేరుతో మోసాలు, తదితర వంటిసమస్యలపై ఈరోజుమొత్తం45 ఫిర్యాదులు అందజేశారు. ఈప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పిఆదినారాయణ, లీగల్‌అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల శిథిలావస్థ భవనం కూల్చివేతకై వినతి

డి.హిరెహాళ్ సెప్టెంబరు 1 ప్రభాతవార్త



ఎంఈఓ కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

వికలావస్థకుచేరి విద్యార్థుల పాలిట ప్రమాదకరంగా మారిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాత భవనమును కూల్చివేయాలని సోమవారం ఎంఈఓ గోపాల్ కు వినతిపత్రం అందజేశారు. డి.హిరెహాళ్ మండలం కొత్తహడగలి గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డితో కలిసి ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుబేర్ ఎంఈఓ కు వినతిపత్రం ఇస్తూ వెంటనే విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని పురాతన పాఠశాల భవనం ఈ మధ్య కురిసిన వర్షాలకు గోడల్లో వర్షపు నీరుచేరి గోడలకు నిర్మించిన రాళ్ల కూలుతున్నాయని మా పిల్లలను పాఠశాలకు పంపేందుకు భయమేస్తోందని వారు వాపోయారు. ఉపాధ్యాయులు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఒకే భవనంలో విద్యాబోధన చేస్తున్నారని ఇది ఇబ్బందికరంగా ఉందని కన్వీనర్ పేర్కొన్నారు. విరామ సమయంలో విద్యార్థులు ఆవరణలో ఉన్న శిథిలావస్థ భవనం సమీపంలో విద్యార్థులు ఆడుకోవడానికి వెళ్తుంటారని ఆ సమయంలో భవనంపై నుండి రాళ్లపడితే ప్రాణాపాయం సంభవిస్తుందని ఆయన వివరించారు. ఈ మధ్యనే అది గమనించిన ఉపాధ్యాయులు ఆడుకుంటున్న విద్యార్థులను ప్రాణాపాయం నుండి కాపాడారని వారు తెలిపారు. అధికారులు వెంటనే ఆ భవనమును కూల్చివేసి దాని స్థానంలో నూతన పాఠశాల భవనం నిర్మించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## రోడ్డు ప్రమాదంలో రమేష్‌కు తీవ్ర రక్తగాయాలు

- శిర ఆసుపత్రికి తరలించమంటే అగళి ఆసుపత్రి దగ్గర వదిలి 108వాహనం వారు వెళ్లారు
- ప్రమాదం జరిగిన వ్యక్తిని ప్రైవేట్ వాహనంలో శిర ఆసుపత్రికి తరలింపు

అగళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండలపరిధిలోని కరిదాసనపల్లి సమీపంలో ద్విచక్ర వాహణం రోడ్డు ప్రమాదంలో రమేష్ అనే వ్యక్తికి కాళ్లకు, తలకు, శరీరానికి తీవ్ర రక్తగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం శిర ఆసుపత్రికి తరలించారని 108 వాహనంకు సమాచారం అందించకగా వారు అగళి ప్రాథమిక ఆసుపత్రి వద్ద వదిలి చేతులు దులుపుకున్నారని, 108 వాహణం శిర ఆసుపత్రివరకు క్షతగాత్రున్ని తరలించలేదని, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షతగాత్రున్ని ప్రత్యేకంగా ప్రైవేట్ వాహనం ద్వారా శిరా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. ప్రమాదం జరిగి తీవ్ర రక్తగాయాలతో బాధపడుతున్న వ్యక్తిని మార్గ మద్యంలో అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దనే విడిచిపెట్టి వెళ్లారని, ఈ విషయంలో 108 వాహణం వారిని సంప్రదిస్తే మాకు కర్ణాటకకు తరలించేందుకు అవకాశం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి, అక్కడే వదిలి వెళ్లారని గ్రామస్తులు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

బెలుగుప్ప, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

మండల కేంద్రంలో సోమవారం చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ పథకాలలో జిల్లా కార్యదర్శి వైబి. మల్లికార్జున ఇంటింటి కీవెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన తొలి సంతకంతో 3వేల ఉన్న పెన్షన్‌ను 4వేలు చేసి, పెండింగ్ ఉన్న పెన్షన్లను కలిపి అందజేసిన ఘనత ఆయనదన్నారు. మండల వ్యాప్తంగా 5,693 మందికిగాను 5,177 పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో 90.94 పర్సెంట్ పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అధికారి లక్ష్మినారాయణ తెలిపారు.

## పంట కోత ప్రయోగాలను జాగ్రత్తగా నిర్వహించండి

### - తహసిల్దార్ అనిల్ కుమార్

బెలుగుప్ప, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

మండలంలో సాగుచేసిన వివిధ పంటలపై నిర్వహించే పంట కోత ప్రయోగాలను జాగ్రత్తగా నిర్వహించాలని వీఆర్వోలకు, వ్యవసాయ సిబ్బందికి సూచించారు. పంట కోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యతను మరియు నిర్వహించే పద్ధతిని ఏ ఎస్ ఓ మమత వివరించారు. మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియను ఈనెల 30వ తారీకు లోపు ప్రతి ఎకరమును ఈ క్రాప్ బుకింగ్ నందు నమోదు చేయాలని ఆదేశించారు. పంట నమోదు పై ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్ ,మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, ఏ ఎస్ ఓ మమత, వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన పరిష్కారం చూపండి

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..

పుట్టపర్తి(కలెక్టరేట్), సెప్టెంబర్ 01, ప్రభాతవార్త



ప్రజల సమస్యలు ఆలకిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా అర్జీలు సమర్పిస్తున్నారని, వారు సంతృప్తిచెందేలా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తోపాటు, డిఆర్వో విజయ సారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగాపరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్‌ఎస్‌ఎల్‌ఏ, రీఓపెనింగ్‌లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి ప్రజలు భూసమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్‌ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో డివిజన్ల వారీగా అందిన అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. పుట్టపర్తి 67, పెనుకొండ 51, ధర్మవరం 41,మరియు కదిరి 15 అర్జీలు, మొత్తం 174 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

## ఉరవకొండలో వాహనాల పార్కింగ్ సమస్యకు పరిష్కారమేది..!

-దుకాణాలు మందు, బ్యాంకుల ముందు కొనసాగుతున్న పార్కింగ్

-పాదచారులు, కార్లు, బస్సులు, లారీల రాకపోకలకు ఇబ్బందులు

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ఉరవకొండలో యూనియన్ బ్యాంకువద్ద రోడ్డు పక్కనే నిలిపి ఉంచిన వాహనాలు



ప్రభుత్వాసుపత్రి ఆవరణం వాహనాల పార్కింగ్ ప్లేస్‌గా కనిపిస్తున్న దృశ్యం

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో వాహనాల పారికంగ్ సమస్యకు పరిష్కారమే లేకుండా పోతోంది. నిత్యం పోలీస్ స్టేషన్ ప్రాంతం మొదలు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, గుంతకల్లు రోడ్డు, సీఎస్ఐ చర్చి రోడ్డుల్లో ఎక్కడ చూసినా రోడ్లపై నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలే కనిపిస్తుంటాయి. ఏడెనిమిదేళ్ల క్రితం ఉరవకొండలో ప్రధాన రోడ్డు వెడల్పు జరుగగా వాహనాల పార్కింగ్, ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయకుండా ఇష్టా రాజ్యంగా పనులను ముగించిన ఫలితంగా ప్రజలు నేడు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఏదైనా పని నిమిత్తం ఒక ద్విచక్ర వాహనంలో ఇంటి నుండి బయటకు వస్తే ఆ వాహనాన్ని ఎక్కడ నిలపాలన్నది దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయి. ఇక కార్లలో బయటకువస్తే పరిస్థితి మరిత దారుణంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి పరిస్థితుల్లో దుకాణాల ముందు ప్రధాన రోడ్డుపైనే వాహనాలు నిలిపి ఉంచాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో రోడ్లు కుచించుకుపోయి పాదచారులు, బస్సులు, లారీలు, కార్లు ఇతరత్రా వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనాల పార్కింగ్ సమస్యకు తోడు ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ తోపుడు బండ్లను ఉంచి వ్యాపారాలు చేసుకోంటుండటంతో ప్రతినిత్యం క్లాక్‌టవర్ కూడళి, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, వైఎస్సార్ విగ్రహం కూడలి, గుంతకల్లు రోడ్డు సులభ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోతోంది. పార్కింగ్ సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

**పార్కింగ్ ప్లేస్‌గా మారిన ప్రభుత్వాసుపత్రి :** కాగా పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి పార్కింగ్ ఏరియాను తలపిస్తోంది. ఆసుపత్రిఆవరణంలో ద్విచక్రవాహనాలు, కార్లుపెట్టి తమ పనులు చూసుకొని వచ్చి వాటిని తీసుకెళుతుండటంతో ఆసుపత్రి ఆవరణంలో ఎక్కడ చూసినా వాహనాలే కనిపిస్తుంటాయి. ఆసుపత్రికి వచ్చేరోగుల వాహనాలను పారి కంగ్ కుప్రత్యేకషెడ్లుఉన్నా రోగులురాకుండా ఇతరులుతమ వాహనాలను ఆసుపత్రి ఆవరణంలో నిలుపుతున్నా ఇదేమని ప్రశ్నించేవారే లేకుండా పోయారు.

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానించిన బాలలోకేష్




కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబును ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ( తిశిళీదిది ) రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన లోకేష్ యాదవ్ అనంతపురం పట్టణంలో ఘనంగా గజమాలతో సన్మానించారు, పార్టీ కోసం పనిచేసినందుకు తనను గుర్తించి రాష్ట్ర డైరెక్టర్ పదవి అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు సదా ఋణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. కడప ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని పార్టీ ప్రతిష్టత కోసం సైనికుల పనిచేస్తామని పేర్కొన్నారు.

## ధర్మవరం ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్‌గా సాయికృష్ణ బాధ్యతల స్వీకరణ

ధర్మవరం, సెప్టెంబరు1(ప్రభాతవార్త)



ఇన్చార్జ్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరిస్తున్న సాయికృష్ణ

ధర్మవరం మున్సిపాలిటీ ఇన్చార్జ్ కమిషనర్ సాయికృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రమోద మ్యార్ ఆగస్టు 31వతేదీ పదవీవిరమణ పొందారు. దీంతో దర్మవరం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో ఈఈగా పనిచేస్తున్న సాయికృష్ణ విదులు కొనసాగిస్తున్న సాయికృష్ణకు ఉన్నతాదికారులు బాధ్యతలు అప్పగిస్తూ ఉతర్వులు జారీచేశారు. దీంతో సాయికృష్ణ ఇన్చార్జ్కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని చంద్రబాబు నగర్ లో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేసినపింఛన్ దారులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1వ తేది ఇంటి వద్దకే పింఛన్లు అందించడంపై హర్షం వ్యక్తమవుతోందని అదేవిదంగా అర్బన్ నియోజకవర్గంలోనే ప్రతి నెల 12.72 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 5కీలక హామీలు నెరవేర్చామని పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశామని,అదేవిదంగా తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థి కి15వేలు ఆర్థికసాయంచేస్తున్నాం,ఆగష్టు 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని ఏడాదిలోనే 10లక్షల కోట్ల పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలుకల్పించామన్నారు. రానున్న నాలుగేళ్లలో 30లక్షల ఉద్యోగాలుకల్పిస్తామన్నారు. హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి రెట్టింపు స్థాయిలో నీరు తెస్తున్నామని ఇప్పుడుశ్రీశైలంనుంచి కుప్పంవ రకునీ రుతీసుకెళ్లామన్నారు.జగన్ రెడ్డి పాలనలో కనీసం తట్టెడు మట్టి ఎత్తలేదని అక్టోబర్ 2నాటికి డపింగ్ యార్డ్ ను తరలిస్తామన్నారు. అనంతపురంని రాష్ట్రంలోనే నెంబర్1గానిలుపుతామన్నారు.రుషికొండ నుంచి ప్రభుత్వం నెలకు 7కోట్ల ఆదాయం వచ్చేదన్నారు.ఇప్పుడు తన రాచరికపు పాలన కోసం ప్యాలెస్ కట్టుకున్నా డన్నారు. దాని వలన 30లక్షల ఖర్చు అదనపుభారవ వుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యో గులు తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ దారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

# వెన్నుపోటుకు ఆధ్యుడు నారా చంద్రబాబునాయుడు

## - సీఎంగా రాయలసీమకు చేసింది చంద్రబాబు ఏమీ లేదు - రైతుల పక్షపాతి వైఎస్.జగన్

## - మాజీ మంత్రి సాకే శైలజానాథ్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే వెన్నుపోటుకు ఆధ్యుడిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతాడని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు సీఎంగా ఎన్నికై 30 ఏళ్లు అయిందంటూ టిడిపి నేతలు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పిల్లను ఇచ్చిన మామకు వెన్నుపోటు పొడిచి సీఎం పదవి లాక్కోవడమే కాకుండా ఆయనపై చెప్పులు వేయించి, అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించకుండా అగౌరవంగా బటకు గెంటించి ఆయనను క్షోభకు గురి చేసి ఆయన చావుకు కారణం చంద్రబాబునాయుడు కాదా అని ఆ పార్టీ నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాయలసీమకు చేసిందేమీ లేదని విమర్శించారు. కుప్పంకు హంద్రీనీవా జలాలు తీసుకొచ్చానని పూజలు చేయడం హాస్యాస్పదమన్నారు. గతంలో హంద్రీనీవా సుజల స్రవంతిని వైఎస్ఆర్ పూర్తి చేస్తే వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వాటిని కొనసాగించి, 2024 ఫిబ్రవరిలో నీటిని విడుదల చేశారని గుర్తు చేశారు. రంగులు మార్చి శిలాఫలకాలు మార్చినంత మాత్రాన చరిత్ర మారదని ఆయన పేర్కొన్నారు. రైతులను చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు బాంధవుడిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతు సంక్షేమానికి కృషి చేస్తే, నేడు చంద్రబాబు నాయుడు రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. దోపిడి దారులకు, అవినీతి పరులపై చంద్రబాబునాయుడుకు ప్రేమ ఎక్కువ అని, సామాన్యులను మాత్రం ఏ మాత్రం పట్టించుకోడని విమర్శించారు. నేడు వికలాంగుల పెన్షన్లు తొలగిస్తూ వారిని క్షోభకు గురిచేస్తున్నారని ఆరోపిం చారు. రేసింగ్‌ల పేరిట శింగనమల నియోజకవర్గంలో రేసింగ్‌ల పేరిట వాహనాలు వేగంగా నడిపి ఒక వ్యక్తి కాలు పోయేందుకు కారకులైతే వారిపై ఎస్పీ, కలెక్టర్ ఎందుకు దృష్టి సారించడం లేదని ఆయన ప్రశ్నించారు. విలేకర్ల సమావేశంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, బుక్కరాయ సముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్‌తోపాటు పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

# సమగ్ర గ్రామీణాభివృద్ధికి చర్యలు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

:సమగ్రంగా గ్రామీణాభివృద్ధికి అన్నిరకాలచర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 2.30 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గోకులం షెడ్ పశువుల షెడ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.లబ్ధిదారురాలు సావిత్రిఆర్.భాస్కర్ రెడ్డితో మాట్లాడుతూ మీకు ఎన్ని పశు వులు ఉన్నాయి, ఎంత ఆదాయం వస్తోంది, షెడ్ కట్టడానికి ఎన్ని రోజులు పట్టిందని అడగగా, మాకు 8 ఆవులు ఉన్నాయని, లీటరు పాలుకు 39 రూపా యలు వస్తోందని, గోకులం షెడ్ ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారురాలు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం అక్కడే కంపోస్ట్ పిట్‌కు భూమి పూజ చేశారు.తదనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. మొక్కలను పెంచి పెద్ద చేసేలా సంరక్షిం చాలని షెడ్ మిత్రలకు సూచించారు. ఎస్డబ్ల్యూపిసి కేంద్రంలో విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, నీటి సౌకర్యం కల్పించాలని, వర్మీ కంపోస్ట్ అమ్మకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడే నాడప్ ఫిట్స్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆ తరువాత ఎండోమెంట్ భూమిని పరిశీలించి అక్కడ నీరు నింపేందుకు తగినచర్యలుతీసుకుంటామని తెలిపారు. అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవా కేంద్రం వద్ద ఉపాధి హామీ కింద 35 వేల రూపాయలతో నిర్మించిన పశువుల నీటి తొట్టెను జిల్లా కలెక్టర్ ప్రారం భించా రు. ఆ తర్వాత అక్కడే75వేల రూపా యలతో ఏర్పాటు చేసిన రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మరిన్ని అభివృద్ధి పనులుచేపట్టడం జరుగు తుందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ కింద అభివృద్ధి పనులుచేపట్టడం ద్వా రాగ్రా మాల్లోస్వచ్ఛతపెంపొందించేం దుకు అవకాశంఉంటుందన్నారు.లక్ష్యాలకుఅనుగుణంగా ఉపాధి పనులు చేపడతా మన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.గంగాధర్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, తహసీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఓ దివాకర్, పంచాయతి కార్యదర్శి పద్మావతి, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



గోకుల్ షెడ్లను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు.

# సిపిఎస్ రద్దు ఓపిస్ ముద్దు - సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

అనంతపురం సెప్టెంబరు 01 ప్రభాతవార్త

సిపిఎస్ రద్దు ఓపిఎస్ ముద్దు అంటూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. విజయవాడ కేంద్రంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్ధతుగా సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సచివాలయ ఉద్యోగ జెఏసి నేతల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు డి.సుధాకర్, వి.లక్ష్మీనారాయణ, శివశంకర్, వీరనారప్ప, మల్లికార్జున, సిరాల చంద్ర, రామకృష్ణ, మంజునాథ్, జానకి రమేష్, మారుతీ ప్రసాద్, పర్వతరెడ్డి, తులసిరామ్, హారతి,సావిత్రిబాయ్, రెహానా, జబీనా, సమీనా,కృష్ణారెడ్డి,సందీప్, రంగనాథ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఓపిఎస్ స్కీంను కొనసాగించాలని, సిపిఎస్‌ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2004 సంవత్సరం ముందు వున్న ఓల్డ్ స్కీం పింఛను స్కీంను తిరిగి ప్రారంభించాలని, ఉద్యోగులు పదవీ విరమణ పొందిన తర్వాత వారి ఆరోగ్య అవసరాలకు, కుటుంబ పోషణకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల అందరికీ ఈ చట్టం తీసుకురావాలని సచివాలయాల ఎదుట వారు ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.



నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తునన సచివాలయ ఉద్యోగులు

# వయోజన విద్యాశాఖ పర్యవేక్షకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

## - జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని వయోజన విద్యాశాఖలో ఖాళీగా ఉన్న రెండు (కదిరి డివిజన్-1, పెనుకొండ డివిజన్-1) పర్యవేక్షకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అనంతపురం జిల్లా కలెక్టర్ శివనారాయణ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖలో పని చేస్తున్న అర్హులైన ఎస్జీటీలు, పిఇటిలు, గ్రేడ్-2 భాషా పండితులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులను జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఎంపిక చేయనుందని వివరించారు. దరఖాస్తులను వయోజన విద్యాశాఖ కార్యాలయం, అనంతపురంలో సెప్టెంబర్ ఎనిమిదిలోపు సమర్పించాలని కోరారు. అభ్యర్థులకు పదేళ్ల ఉద్యోగా నుభవం, 45 ఏళ్లలోపు వయస్సు ఉండాలని చెప్పారు. అదనపు అర్హతలకు, మండల, జిల్లా, రాష్ట్ర లిటరసి ఆర్గనైజర్ లేదా రిసోర్స్ గ్రూప్‌లో పనిచేసిన అనుభవం గల వారికి ప్రాధాన్యముం టుందని పేర్కొన్నారు. మాస్ కమ్యునికేషన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, కళాజాతాలలో పని చేసిన అనుభవం ఉన్నవారు తగిన ధృవీకరణ పత్రాలను దరఖాస్తుతో జత చేయాలని కోరారు. మౌఖిక పరీక్షకు సెప్టెంబర్ పన్నెండవ తేదిన హాజరు కావాల్సి ఉంటుందని, మరిన్ని వివరాకలు 9849909212, 949030 9012 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

### స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో ప్రతి పాఠశాల రిజిస్టార్ అవ్వాలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తప్పని సరిగా స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో రేపటిలోగా నమోదు చేసుకోవాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్స్‌కు జిల్లా విద్యాశాఖాధికారి యం. ప్రసాద్‌బాబు సూచించారు. కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ, సైన్స్ పరిశోధన సంస్థ కలిసి సంయుక్తంగా అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఆధ్వర్యంలో పాఠశాలల పిల్లల్లో సైన్స్ పట్ల జిజ్ఞాసను పెంచి, వారిలో ఆలోచన, విశ్లేషణ, అన్వేషణ సామర్థ్యాలను అభివృద్ధి పరిచి వారి నుంచి నూతన ఆవిష్కరణలు తయారయ్యేలా మార్గ దర్శనం చేసేందుకు యునిసెఫ్, అప్‌షిఫ్ట్‌లతో సంయుక్తంగా ఏర్పడిన సంస్థ అని వారు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి యు.బాలమురళీ కృష్ణను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# సిస్ బిల్లులు వెంటనే జమా చేయండి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

సిస్(ఎస్ఐఎస్) బిల్స్ వెంటనే జమా చేయాలని రాష్ట్ర ఎంఈఓ అసోసియేషన్ అడ్వైజర్ డాక్టర్ హెచ్.రామచంద్ర, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ హెచ్ గురు ప్రసాద్‌లు ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ వెంకట కృష్ణారెడ్డిని విజయవాడలో కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయనకు తెలియజేస్తూ.. త్వరగా బిల్లు సమగ్ర శిక్ష కార్యాలయానికి పంపాలని కోరారు. అందుకుగాను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే బిల్స్ సమగ్ర శిక్షకు పంపివేయ డం జరిగిందని వారు తెలిపారు. తర్వాత సమగ్ర శిక్ష స్టేట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగేశ్వరరావుని సంప్రదించారు. సమగ్ర శిక్ష ఎస్‌పిడి త్వరగా పంపమని ఆదేశాలు ఇచ్చారు. త్వరలోనే అనంతపురం జిల్లాకు చెందిన ఎం ఈఓ-2లకు సీస్ బిల్స్ క్రెడిట్ చేస్తామని తెలియజేయడం జరిగిందన్నారు.



ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డికి వినతిస్తున్న నేతలు

# మోదీ తల్లిపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు తగదు

## - కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఎస్పీకి ఫిర్యాదు - రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తల్లిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బిజెపి నేతలు ఖండించారు. నరేంద్రమోదీ తల్లిపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ నగరంలోని టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు బిజెపి నేతలు నిరసన ర్యాలీ నిర్వహించి రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, సెల్ స్టేట్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదకుటుంబంలో నరేంద్రమోదీ తల్లి జీవించినప్పటికీ తన పిల్లలను మాత్రం ఉన్నత విలువలతో పెంచారన్నారు. మాతృమూర్తి నేర్పిన విలువలతో కూడిన జీవన విధానం వల్లే నరేంద్రమోదీ ప్రధాన మంత్రి స్థాయికి చేరుకున్నారన్నారు. అలాంటి మాతృమూర్తిపై రాజకీయ ప్రయోజనాల కోసం కించపరిచేలా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతీయ సం స్కృతికి విరుద్ధమన్నారు. రాహుల్ గాంధీపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఆంజినేయులు, శ్రీదేవి, సీనియర్ నాయకులు రత్నమయ్య, అల్లాడి రామచంద్రయ్య, జగన్‌మో హన్, లలిత్‌కుమార్, మహ్మద్ రఫీతోపాటు పలువురు నాయకులు మహిళా నేతలు పాల్గొన్నారు.



ర్యాలీగా వెళ్తున్న బిజెపి నేతలు

# త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

ఆత్మకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని మదిగుబ్బ, రంగంపేట గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక అనంతపురం కమిటీ ఆధ్వ ర్యంలో త్రైత సిద్ధాంత భగవదీతపై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షు డు మల్లిఖార్జున మాట్లాడుతూ సర్వ మానవాళికి సంబంధించిన జ్ఞానం భగవద్గీ తలో ఉందన్నారు.సర్వ మతాలకు సమన్వయపరిచే త్రైత సిద్ధాంత ఆధ్మాత్మిక గ్రంధాలను అందురూ చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నా రు.త్రైత సిద్ధాంత భగవద్గీతలోని అంశాలను ప్రతి ఒక రు తెలుసు కోవడంతో పాటు వాటిని అనుసరించాలని కోరారు. భగవద్గీతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు సుధాకర్, యువశేఖ ర్,మోహన మ్మ,గౌరి ప్రియ,మాధవి, నారాయణమ్మ, విజయక్క, నీలా వతి,నాగి రెడ్డి,చందూ, లక్ష్మిదేవి,నాగేశ్వరి,నాగమణి,స్వర్ణ తదితరులు పాల్గోన్నారు.





త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

# నగర అభివృద్ధిలో భాగస్వామ్యం కండి

## - నూతన స్టాండింగ్ కమిటీ సభ్యులకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత సూచన

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

నగర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నూతన స్టాండింగ్ కమిటీ సభ్యులకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపికైన గూడూరు మల్లికార్జున, జయలలిత, రామాంజినమ్మ, దేవి, లావణ్యలు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తమకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో స్టాండింగ్ కమిటీ ఎంతో కీలకమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అభివృద్ధి పనుల మంజూరులో కీలకంగా పని చేయాలని సూచించారు. సమావేశంలో ప్రజా సమస్యలపై గళం విప్పాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితోపాటు పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్‌లు అభినందించారు.



స్టాండింగ్ కమిటీ సభ్యులను అభినందిస్తున్న అనంత వెంకట రామిరెడ్డి

# అనంతపురము జిల్లా పాస్టర్లు వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

పాపంపేటలోని షారోన్ ఆరా ధన మందిరంలో సోమవారం అనంతపురము జిల్లా పాస్టర్లు వెల్ఫేర్ సొసైటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్ రెవ. ఎమ్.తిమోతి రావు, వైస్ చైర్మన్ రెవ. డా.కె.వి. రఘునాథ్ డేనియల్, మెంబెర్స్ రెవ.ఎమ్. నెహెమ్యా నాయక్, రెవ.బి.సచార్, రెవ.బి. ఎమ్. ప్రతాప్ కుమార్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహిం చారు. రానున్న 3 సంవత్సరముల కొరకు ప్రెసిడెంట్‌గా రెవ.డా. ఎస్. యెషయా, వైస్ ప్రెసిడెంట్‌గా రెవ.డా.సి.అనిల్ కుమార్, సెక్రెటరీగా రెవ.ఎమ్. వరప్ర సాద్, జాయింట్ సెక్రటరీగా రెవ.కురి యన్ దాని యేలు, కోశాధికారిగా రెవ. ఆడమ్, ఈసీ మెంబెర్స్‌గా రెవ.వి.డే విడ్ రాజ్, రెవ.వి. రాజశేఖర్, రెవ. ఎస్.జీవ రత్నం, రెవ.పి.డేనియల్ కొండయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంకు జిల్లా వ్యాప్తంగా 125 మంది దేవుని సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు ఐజయ్య మాట్లాడుతూ.. పాస్టర్ల కు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పాస్టర్ల సంక్షేమా నికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనం తరం షారోన్ ఆరాధన మందిరము వారు అందరికి ప్రేమవిందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాస్టర్ లందరూ పాల్గొన్నారు.



అనంతపురము జిల్లా పాస్టర్లు వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ నేతలు

# ఆధునిక సౌకర్యాలతో గెస్ట్ హౌస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని ఆధునిక వసతులతో అందుబా టులోకి తీసుకొచ్చామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. శిథిలావస్తకు చేరుకున్న జడ్పి గెస్ట్ హౌస్‌ను రూ.25 లక్షల వ్యయంతో మరమ్మత్తులు చేపట్టి ఆధునిక సౌకర్యాలు కల్పించి సోమవారం పున:ప్రారంభించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పూజలు నిర్వహించి గెస్ట్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జడ్పి గెస్ట్ హౌస్ శిథిలావస్తకు చేరుకోవ డంతో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరైనా వస్తే ఇబ్బందిగా ఉండేదన్నారు. అందరి సపకారంతో గెస్ట్ హౌస్‌ను మరమ్మత్తులు చేయించి అందుబా టులోకి తీసుకొచ్చామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ శివశంకర య్యతోపాటు కార్యాలయ ఏఓలు, సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



గెస్ట్ హౌస్‌ను పున:ప్రారంభిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

# ప్రజా సమస్యలు పట్టని ప్రజా ప్రతినిధులు

## - సమావేశాలకు వరుసగా డుమ్మా కొడుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

## - నేడు మండల సర్వ సభ్య సమావేశం

శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి తాపత్రయ పడే ప్రజా ప్రతినిధులు మండల సర్వ సభ్య సమావేశాలకు వరుసగా డుమ్మా కొడుతుండటంతో ఇటువంటి ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలు పట్టవా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించ నున్న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నారు. గత సంవత్సర కాలం నుంచి స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపిటిసి మెంబర్లు, జడ్పిటిసి, కొందరు అధికారులు సర్వ సభ్య సమావేశాలకు డుమ్మా కొడుతూ అసలుకు ప్రజా సమస్యలు తమకు అవసరం లేనట్టు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తమపై నమ్మకంతోనే స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసి గెలిపించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుని వారి గ్రామాల్లోని, ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వరుసగా సర్వ సభ్య సమావేశాలకు హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యామ్నాయ విత్తనాలకు రైతులకు ఉచితంగా అందించాలి

## - రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రైతాంగ కోరికల దినం సందర్భంగా మండల కేంద్రంలో ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని, అధికారంలో లేనప్పుడు రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదని పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలను ఆవిరి మూటలుగా మారుస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను ఉచితంగా అందించాలని, యూరియా అందుబాటులో ఉంచాలని అనా న్నరు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం-2022ను ఉప సంహరించుకోవాలన్నారు. ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు 20వేల అన్నదాత సుఖీభ వను తక్షణం అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో సీపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, చికెన్ బాషా, భయన్న, మునిస్వామి, బండి వెంకట రాముడు, రామసుబ్బారెడ్డి, నారప్ప, ముత్యాలు, రూప్లా నాయక్, శ్రీనివాసులు, రామాం జినేయులు, రామకృష్ణ, ఆదినారాయణ, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏపి రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# నేడు వైయస్సార్ వర్ధంతి వేడుకలకు తరలిరండి

## - వైసీపీ మండల కన్వీనర్ సాకే వెంకటేష్

రాప్తాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద నేడు మంగళవారం ఉదయం 9 గంటలకు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రానున్నారన్నారు. కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైకాపా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైకాపా అనుబంధ సంఘాలు, నూతన వైకాపా గ్రామపంచాయతీ కన్వీనర్లు సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



వైసీపీ మండల కన్వీనర్ సాకే వెంకటేష్

# పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దాల్ వీరనారాయణ



పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సోమవారం (సెప్టెంబర్ 1) టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దాల్ వీరనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ లక్ష్మి, శ్రీధర్‌రావు, బూత్ ఇన్‌చార్జ్ గురుమూర్తి, గ్రామ మహిళా పోలీసు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్స్‌లో అసంబద్ధ డిప్యుటేషన్లు రద్దు చేయాలి



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని ఎపి మోడల్ స్కూల్స్‌లో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు లేనిచోట తాత్కాలిక పని సర్దుబాటు పేరుతో సమీప మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారంలో మూడు రోజులు పాటు వారి సొంత పాఠశాలల్లో మరో మూడు రోజులు పాటు డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలల్లో పనిచేయాలనే ఆదేశాలను వెంటనే విరమించుకోవాలని ఎస్‌టియు ఎపి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణ రెడ్డి, రామాంజనేయుల ఆధ్వర్యంలో ఎపిఎంఎస్ఎస్ టియు జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, రాష్ట్ర కౌన్సెల్లర్లు యాదవ మూర్తి, బాలి రెడ్డిలు, జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బా బు ను కోరారు. రమణ రెడ్డి మాట్లాడుతూ మెగా డిఎస్సీ 2025లో పిజిటి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ పోస్టులను నోటిఫై చెయ్యలేదని ఖాళీగా ఉన్న పోస్టుల్లోకి కొత్త టీచర్లు వచ్చే అవకాశం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న పలు ఉపాధ్యాయులు రాజా రెడ్డి, మోహన్, మధుసూదన్, నాగరాజు ఉపాధ్యాయిని రమాదేవి, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

**LOSS OF PASSPORT**

I, KESAGALLA SUGUNAKAR BABU S/O K NARASIMHULU, D.NO.MIG 343, D.NO 28-5-459, APHBCOLONY, ANANTAPUR.THE SAID PASSPORT WAS LOST BY ME AT COURT ROAD, ANANTAPUR PASSPORT NUMBER, A0084376, IFANY ONE FOUND PLEASE INFORM ABOVE ADDRESS

04ATP01_04ATP01.qxd 01-09-2025 PM 11:12 Page 1



# ప్రజల సొమ్ముతో రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నాడు

## ఆదాయం వచ్చే చోట..30లక్షల ఖర్చు వచ్చేలా చేశాడు..జగన్ రెడ్డిపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు





:పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు

అనంతపురం సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

ఐదేళ్లపాటు రాచరికపు పాలన సాగించిన జగన్ రెడ్డి రుషికొండపై రూ. 500 కోట్లతో ఒక ప్యాలెస్ నిర్మించుకున్నాడని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంత పురం నగరంలోని పలు ప్రాంతాల్లో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కమిషనర్ బాలస్వామి, టిడిపి రాష్ట్ర నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సోమ వారం ఉదయం పింఛన్లు పంపిణీ చేశారు. 9, 31 వ డివిజన్ తో పాటు రుద్రంపేట పంచాయతీ లోని చంద్రబాబు నగర్ నందు ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రతినెలా ఒకటవ తేదీన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అని కూడా ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ పై అన్ని చోట్ల హర్షం వ్యక్తమవుతోందన్నారు.

అనంతపురం అర్బన్ నియోజకవ ర్గంలోనే రూ. 12.72 కోట్లు పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 125 కోట్ల రూపా యల మేర పింఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 5 కీలక హామీలు నెరవేర్చామని దగ్గుపాటి అన్నారు. పింఛన్ల పెం పు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ యాక్ట్ రద్దు వంటివి చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా కల్పించమ న్నారు. ఏడాదిలోనే 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబ డులు తీసుకురా వడమే కాకుండా.. 10 లక్షల ఉద్యోగాలు కూడా తెచ్చారని.. ఇం దులో మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. రానున్న నాలుగేళ్లలో 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు రికార్డు టైం లో పూర్తిచేసి 3700 క్యూసెక్కుల మేర నీరు జిల్లాకు తీసుకొస్తు న్నామన్నారు. శ్రీశైలం నుంచి కుప్పంకి నీరు తీసుకెళ్లా రంటే అది చంద్రబాబు కృషి వలన మాత్రమేనన్నారు. జగన్ రెడ్డి పాలనలో కనీసం తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని విమర్శలు చేశారు. అక్టోబర్2 నాటికి డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను పూర్తిగా తరలిస్తామన్నారు. డంపింగ్ యార్డ్ ను కూడా తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. అనంతపురంని రాష్ట్రంలోని నెంబర్ వన్ గా నిలుపుతామన్నారు. రుషికొండపై గతంలో ప్రభుత్వానికి ప్రతి నెల 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదన్నారు. కానీ జగన్ రెడ్డి తన రాచరికపు పాలన కోసం రూ.500 కోట్ల ప్రజా సొమ్ముతో ప్యాలెస్ నిర్మించుకున్నారన్నారు. దీని వలన ఇప్పుడు విద్యుత్ బిల్లులతో పాటు ఇతర మెయింటెనెన్స్ ఖర్చులు 30 లక్షల వరకు వస్తోందన్నారు. ఒక ముఖ్యమంత్రి వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడమే కాకుండా అదనపు భారం పడిందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ సుజావుగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్. అనంతపురం రూరల్ లోని చియ్యేడు గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.

అనంతపురంరూరల్,సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :

అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పలు వివరాలను ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతినెలా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను పంపిణీ చేస్తున్నారా, ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ డబ్బు సరిపోతుందా, మీకు ఉపయోగపడుతోందా, ఎందుకుఉపయోగించుకుం టున్నారు, ఇందులో పొదుపు ఏమైనా చేస్తున్నారా అంటూ పలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం చేయగలుగుతామా అంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీసుజావుగాపూర్తిచేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,80,471 పెన్షన్లు ఉన్నాయని, పెన్షన్ల కోసం 123 కోట్ల 86 లక్షల రూపా యలను పంపిణీచే యడంజరుగుతోందన్నారు. పెన్షన్లను పూర్తి స్థాయిలోపంపిణీ చేయాలన్నారు. ప్రభు త్వం అందించిన పెన్షన్లనులబ్ధిదా రులు సద్వి నియోగం చేసు కోవాలనిసూచిం చారు. ఈ కార్యక్రమంలో సర్ప ంచ్ టి.గంగాధర్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయు డు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, ఎంపిడిఓ దివాకర్, పంచాయతీ పద్మా వతి, సచివాలయ ఉద్యోగులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.





పింఛన్ పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్.

# ఉనికిని కాపాడు కోవడానికి రప్పా రప్పా అంటూ డైలాగులు

## ప్రజలకు న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమే : మంత్రి సవిత

సోమందేపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నా రని, తమ ఉనికి చాటుకోవడానికి రప్ప రప్ప అంటూ డైలాగులు చెప్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో సోమవారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, వృద్ధులు, వితంతువులు, వికలాం గులకు మంత్రి పెన్షన్ అందించి కూటమి ప్రభుత్వం ఎలా ఉంది, ప్రతి నెల మీకు పెన్షన్ వస్తున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు , ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకె ళ్తోందని, ఇచ్చి న మాట ప్రకారం పెన్షన్ దారులకు ప్రతినెల 1వ తేదీన ఇళ్ల వద్దకే వెళ్లి 4000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయు డు అన్నారు, మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు సక్సెస్ అయ్యారని, మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్తో పాటు ఉచిత బస్సు పథకం అమలు చేశారని, తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది విద్యా ర్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద విద్యార్థులు తల్లుల ఖాతా లలో జమచేసామన్నారు., అటు పోలవరం పనులు పూర్తిచేస్తూ ఇటు ఆం ధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు, రానున్న రోజుల్లో కియా తరహ పరిశ్రమలు మరెన్నో ఆంధ్రప్రదేశ్ కు రాను న్నా యని, కృష్ణా జలాలను కుప్పం వరకు తీసుకెళ్లి ప్రతి ఎకరం కృష్ణా జలాలతో తడిచేలా చేసిన ఘనత మా నాయకుడు దక్కుతుందన్నారు, వైసీపీ పార్టీ లేనిపోని రాద్ధాంతాలు చే స్తూ, వికలాం గులకు పెన్షన్లు తీసేసా మంటూ కూటమి ప్రభు త్వంపై విమర్శలు చేస్తున్నారని, వారు చేసే ప్రతి విమర్శ అపార్థం అనడానికి నిదర్శనం ధర్మ వర ంలో జరిగిన సంఘటన అ న్నా రు, చెయ్యి ఉన్న ఓ వ్యక్తి చేయ లేకుండా వీడియో చేస్తూ తన పెన్షన్ పీకేసారంటూ కూటమి ప్రభుత్వం మీద ఆవాస్తవాలు పోస్ట్ చేశారని, మరుసటి రోజే ఆ వ్యక్తి మద్యం తాగుతూ చిందులేస్తూ వీడియో బయటకి రావడంతో అతని వికలాంగుడు కాదని పోలీసులు గుర్తిం చాలని, ఈ విషయంలో ధర్మవరం పోలీసులను అభినందించాలి అన్నారు మంత్రి, వైసీపీ పార్టీ ఎన్ని సినిమా డైలాగులు చెప్పిన వినే వారు ఎవరు లేర ని, కూటమి ప్రభుత్వానికి ఎదురు లేదని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్గా సీఎం చంద్రబాబు నాయుడు నిలబెడతారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేష్, డివి ఆంజనేయులు, భాను కీర్తి శ్రీరా ములు సిద్ధ లింగప్ప, చంద్ర,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి, మహిళలు

# లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

## నోటీసులిచ్చిన దివ్యాంగులకు ఈ నెల యథావిధిగా పింఛన్ ఇవ్వండి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

కంబదూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త

అర్హులైన వారికి పెన్షన్ అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కంబదూరు మండలం కూరాకులపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాం గులకు ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అంతకుమునుపు స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సామాజిక పింఛన్ల పథకంలో నోటీసు లిచ్చిన వారికి ఈనెల యథావిదిగా పింఛన్లు ఇవ్వాలని ఎమ్మె ల్యే సురేంద్ర బాబు అధికారు లను ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన గ్రామంలో ప్రభుత్వ పాఠశా లను సందర్శించి విద్యార్థులను పలకరించారు. ఈ సందర్భంగా అసంపూ ర్తిగా ఉన్న తరగతి గదులను నిర్మించేందుకు చర్యలు తీసుకు ంటామని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం భోజనం పథకం ఎలా ఉందని ఉపాధ్యాయులు చదు వు బాగా చెబుతున్నారా అంటూ విద్యార్థులను అడిగి ఎమ్మెల్యే తెలుసు కున్నారు. దీక్ష అనే విద్యార్థి ఇంటర్ పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లేం దుకు ఆర్థిక స్తోమత లేక చదువును మానేయడంతో సమస్యను తెలు సుకున్న ఎమ్మెల్యే డిగ్రీ చదువుకు నేందుకు సాయం చేస్తామని విద్యార్థికి ధైర్యం కల్పించారు . ఎమ్మెల్యే అమిలి నేని మీడియాతో మాట్లాడు తూ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు భరోసా కల్పించారు. కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పా టు చేసే విధంగా అధికారులతో మాట్లాడతామని చెప్పారు. దేవా దాయ శాఖ నుంచి. నిధులు వచ్చిన తర్వాత ఆలయాల నిర్మాణాలను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు. రంగయ్య ఎంపీగా ఉండి గ్రామాల్లో పూర్తిస్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవని విమర్శించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు కు త్రివేణి అనే స్థానిక మహిళ భూ సమస్య గూర్చి విన్నవిం చుకోవడంతో భర్త మురళి నుండి ఆమెకు రావాల్సి న ఆస్థి పిల్లలకు చెందేలా చూడాలని ఎమ్మెల్యే ఆర్డీవో ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఆర్డిఓ వసంత బాబు, మండల తహశీల్దార్ బాలకిషన్, ఎంపీడీవో సూర్యనారాయణ, మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్ మోహన్, సిడిపిఓ పద్మావతి తదితర సచివాలయ శాఖ అధికారులు, ప్రజలు ,నాయకులు ఉన్నారు.



వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



పాఠశాలను సందర్శించి విద్యార్థుల తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని

# ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చు చూడటం లేదు

## - మెరుగైన వైద్య సేవలతో పాటు..సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తోంది - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత - 5మందికి రూ.2.76లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చులు చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 5 మందికి 2లక్షల,76వేల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. కష్ట సమయంలో తమకు సాయం అందించినందుకు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజలందరకీ మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడైనా ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పక్షంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడు తున్న వారిని సీఎంఆర్ ఎఫ్ ద్వారా అదుకుంటు న్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజక వర్గంలో ఎం తో మందికి ఈ సాయం అందిందన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

# పింఛన్ల తొలగింపుపై వైకాపా శవ రాజకీయాలు

## - అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తాం - గత ప్రభుత్వంలోని దొంగ పింఛన్లు మాత్రమే తొలగిస్తాము - ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

పింఛన్లు తొలగింపుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శవ రాజకీయాలు చేస్తోం దని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్క రికి పింఛన్లు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వంలోని దొంగ పింఛన్లు మాత్రమే తొలగిస్తామని, నిజమైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని ఆయ న భరోసా ఇచ్చారు. సోమవారం పట్టణంలోని 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి నాయకులు పెన్షన్లు తొలగిస్తున్నా మని అనవస రపు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులు కాక పోయినా పింఛన్లు తీసుకున్నారన్నారు. అలాంటి వారికి మాత్ర మే నోటీసులు జారీచేయడం జరిగిందన్నారు. 3 వేలు వున్న పింఛన్లు ఒక్క సారిగా 4 వేలకు పెంచి అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కు తుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 36,203 మంది లబ్ధిదారులకు గాను 16.25 కోట్లు అంద జేస్తున్నామన్నారు. 45 కోట్లతో పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అలాగే గుత్తి, పామిడి మండలాల తాగునీటి సమస్యకు 250 కోట్లతో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుం టున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయ ణస్వామి, పట్టణ అధ్యక్షులు గుణశే ఖర్, మండల అధ్యక్షుడు రామన్న చౌదరి, మున్సి పల్ కమీషనర్ నయీమ్అహమ్మద్, మె ప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమ బిందు, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్యాదవ్, గుజరి మహమ్మ ద్ఖాజ, పజులు, హనుమంతు, శివన్న, వార్డు ఇన్చార్జ్ కుళ్లాయిస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఆర్థికంగా ధీమా

## - అర్హులైన అందరికీ పెన్షన్లు ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎన్టీఆర్భరోసా పథకం కిం ద పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొని గ్రామంలోని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. దేశంలోనే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆధ్యులు టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకోవ డం కోసం అన్నారు. ఎన్టీఆర్ తర్వాత పెన్షన్లను 200 నుంచి 2వేలకు, 3 వేల నుంచి 4 వేలకు పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు.

ఈ రోజు అర్హులైన దివ్యాంగులంద రికీ పింఛన్లు ఇవ్వడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాం గుల పెన్షన్లు పొందారని, అటువంటి పింఛన్ల తొలగింపుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటో ందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, అర్హులైన దివ్యాం గులకు పెన్షన్ ఇవ్వాలని ఆదేశిం చినట్లు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, గుమ్మేపల్లి గ్రామ సర్పంచు దేగల లలితమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు, సాకే అనీల్కుమార్, మా సుల్ చంద్రమోహన్, మట్లగొంది అని ల్కు మార్, తరిమెల విజయ్ కుమార్, ఉల్లికల్లు రంగారెడ్డి, ఆకులేడు నాగభూ షణం, కల్లుమడి ఓబిరెడ్డి, శశిధర్ నాయుడు, లోలూరు చౌదరి, మట్లగొంది సర్పంచు రమేష్, చిన్న జలాలపురం కుళ్లాయప్ప, టిడిపి యూత్ నాయకులు సుధాకర్, సుదర్శన్నాయక్, బ్యాళ్ల సుదర్శన్, అలంకరాయు నిపేట రంగా రెడ్డి, నగరూరు పెద్దన్న, కోయగూర పెద్దన్న, దేగల శ్రీనివాసులు, దేగల కిరణ్, ఎంపిడిఓ భాస్కర్, డాక్టర్ శంకర్నాయక్, ట్రాన్స్కో ఏడి రఘు, ఇన్చార్జ్ ఏఈ విజయ్కుమార్, ఎంఈఓ నరసిం హరాజు, పశువైద్యా ధికారి కిరణ్కుమార్రెడ్డి, వెలుగు ఏపిఎం ఈశ్వరయ్య, పంచాయితీ కార్యదర్శి లు లీలావతి, నాగరాజు, సచివాలయ ఉద్యోగులు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



దేగల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# 4.508 టీఎంసీలకు చేరిన పీఏబీఆర్ నీటిమట్టం..!


## - డ్యాంలోకి 238 క్యూసెక్కులకు పడిపోయిన ఇన్ఫ్లో

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తున్న డాక్టర్ కె.ఎస్.పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో (పీఏబీఆర్) సోమవారం నాటికి నీటి మట్టం 4.508 టీఎంసీలకు చేరిందని డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్ టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముత్యా లప్ప, గంగమ్మ, లక్ష్మిదేవి, రేణుక తెలిపారు. గతనెల 1వ తేదీ నుంచి డ్యాం లోకి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయం నుంచి కృష్ణా జలాలు చేరుతుండగా అదేనెల 2వ తేదీ నుంచి ఉరవకొండ మండలం మోపిడి గ్రామంవద్దగల హెచ్ఎల్సీ లింక్ ఛానల్ నుంచి తుంగభద్ర జలాల చేరిక మొదలైన విషయం తెలిసిందే. పీఏబీఆర్ జలాశ యం నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తు తం 4.508 టీఎంసీ లకు (434.200 మీటర్లు) చేరిందని అధికారులు తెలిపారు. డ్యాంలోకి హంద్రీనీవా కాలువ ద్వారా జీడిపల్లి జలాశయం నుండి కృష్ణా జలాలు 140 క్యూసెక్కులు, హెచ్ఎల్సీ ద్వారా మోపిడి లింక్ ఛానల్ నుండి తుంగభద్ర జలాలు 98 క్యూసెక్కులు చేరుతున్నా యన్నారు. డ్యాం నుండి కుడి కాలువ, విద్యుత్ ఉత్పత్తి, తాగునీటి అవసరాలు తదిత రాలు కలిపి 130 క్యూసెక్కులు అవుట్ఫ్లో కొనసాగుతోందని వివరించారు.



కృష్ణా, తుంగభద్ర జలాలతో కళకళ లాడుతున్న పీఏబీఆర్ డ్యాం



డ్యాంలో 443 మీటర్లకు చేరిన నీటిమట్టం

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

## విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు - పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అందిన వినతులు 390

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలపై నిర్లక్ష్యం తగదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని, ఈపీటిఎస్, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల డేటా అప్లోడ్ త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, హెచ్చరిం చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ లతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు వివిధ అంశాలపై జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ రాదని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్య ధోరణితో జిల్లా కేంద్రానికి అర్జీదారులు వస్తున్నారని అన్నారు.

అలాగే తాను క్షేత్రస్థాయిలో పర్యటించి నప్పుడు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా మండల స్థాయి అధికారులు గైర్హాజరు అవుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇకపై ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మాట్లాడి అర్జీలకు సంబంధించి ఖచ్చితంగా రసీదులు అందజేయాలని ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులందరూ తప్పని సరిగా ప్రతి సోమ వారం పాల్గొనాలని, అలా జరగని పక్షంలో గైర్హాజర యిన శాఖల అధికారులపై ప్రభుత్వ నిబంధనల మేరకు శాఖపరమైన చర్యలు తప్ప వని కలెక్టర్ హెచ్చరిం చారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కా రానికి తాను ఇప్పటి నుండి ప్రత్యేక దృష్టిని సారిస్తానని, ఎక్కడైనా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితుల్లో పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలని, ము ఖ్యంగా అర్జీదారులు సంతృప్తి చెందేలా సత్వరమే సమస్యలను పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా, ఎఫ్ఎస్ఓ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జునుడు, వ్యవసాయ శాఖ అధికారిని ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు మరియు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

# కార్యకర్తకు పార్టీ ప్రమాద బీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



కార్యకర్తకు పార్టీ ప్రమాద బీమా చెక్కును అందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగంపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గోనుగుంట్ల మాదన్న భార్య గంగమ్మ గత కొది ్ద కాలం క్రిందట పాముకాటుకు గురై మరణించినది.తెదేపా సభ్యత్వం తీసుకున్న సమయంలో కార్యకర్తలకు ఇచ్చిన ప్రమాద బీమా ప్రకారం సోమవారం గంగమ్మ కుటుంబ సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రెండు లక్షల రూపాయల చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తెదేపా కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని,పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుం టారని,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే సభకు ఏర్పాట్లు పరవేశిస్తున్న కూటమినేతల దృశ్యాలు



